మంగళవారం 06 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి చైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా 2లో



కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..పిటిషన్‌ను తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు.. 3లో



భారత సైన్యం అప్రమత్తం.. సరిహద్దుల్లో హైఅలర్ట్... 3లో



అపూర్వ ఘట్టానికి ఐదేళ్లు ... ఆర్టికల్ 370 రద్దుపై ప్రధాని మోదీ కీలక ట్వీట్.. 3లో

# తగలబడ్డ బంగ్లాదేశ్

## రాజీనామా చేసి భారత్‌కు షేక్ హసీనా..

## దేశంలో సైనిక పాలన

## అసలు అల్లర్లు ఎందుకు?

## ప్రధాని ఎందుకు పారిపోయారు?

బంగ్లాదేశ్‌లోని అవామీ లీగ్ పార్టీ అధ్యక్షురాలు, ప్రస్తుత ప్రధాన మంత్రి షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. దేశ వ్యాప్తంగా హసీనా పదవి నుంచి దిగిపోవాలని నిరసనలు హోరెత్తుతూ, ఏకంగా ప్రధాని ఇంటినే ముట్టడించిన క్రమంలో ఆమె రాజీనామా చేసి దేశాన్నే విడిచి వెళ్లిపోయారు. బంగ్లాదేశ్ నుంచి పొరుగునే ఉన్న భారత్‌లోని త్రిపుర రాజధాని అగర్తలకు ప్రత్యేక మిలిటరీ హెలికాప్టర్‌లో హసీనా చేరుకున్నారు.

– ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 05



బంగ్లాదేశ్‌లో అల్లర్లు ఎందుకు?

బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె షేక్ హసీనా, ప్రపంచంలో అతి ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన మహిళగా పేరు పొందారు. బంగ్లాదేశ్ లో సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు తేవాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రస్తుత పరిస్థితికి దారి తీసింది. స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు 30 శాతం ఉద్యోగ కోటాను పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో గత నెలలో నిరసనలు ప్రారంభమయ్యాయి.

బంగ్లాదేశ్ జనాభా 17 కోట్లకు పైగా ఉన్నారు. అందులో దాదాపు 3 కోట్లకు పైగా యువకులు నిరుద్యోగులుగా ఉండగా, వారిలో కొందరు విద్యకు దూరం అయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 30 శాతం రిజర్వేషన్ కోటాను ప్రభుత్వం కొట్టేయాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చారు. కోర్టు ఆదేశాలనే తాము శిరసావహిస్తామని షేక్ హసీనా స్పష్టం చేశారు. విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చేందుకు హసీనా నిరాకరించడంతో పరిస్థితి బాగా తీవ్రం అయింది.

అంతేకాక, 1971 సమయంలో బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారి వారసులకు ఈ కోటా వర్తింపజేయడాన్ని వ్యతిరేకిస్తున్నవారు 'రజాకార్లు' అని పేర్కొంటూ షేక్ హసీనా వ్యాఖ్యలు చేశారు. దీంతో జూలై నెలలో ఢాకా యూనివర్సిటీలోని తమ హాస్టళ్లను వదిలేసి వేలాది మంది విద్యార్థులు నిరసన తెలిపారు. హసీనా వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసినట్లు అయ్యాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పౌరుల్లో అశాంతిని కలిగించింది. దీంతో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు సివిల్ సర్వీస్ ఉద్యోగాల విషయంలో వివాదాస్పద కోటా విధానాన్ని వెనక్కి తీసుకుంది. దాని పరిధిని తగ్గించింది కానీ పూర్తిగా రద్దు చేయలేదు.

పైగా దేశ వ్యాప్తంగా నిరసనల్లో పాల్గొంటున్న వారు విద్యార్థులు కారని, వారంతా ఉగ్రవాదులు అని ప్రధాని షేక్ హసీనా కొన్ని మాటలు అన్నారు. వారిని అణచివేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. దీంతో నిరసనకారులు మరింత రెచ్చిపోయారు. వన్, టూ, త్రీ, ఫోర్.. షేక్ హసీనా ఈజ్ ఏ డిక్టేటర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. నిరసనకారులను అదుపు చేసేందుకు బంగ్లాదేశ్‌లో పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది కొద్ది వారాలుగా ప్రయత్నిస్తున్నారు. కానీ నిలువరించలేకపోతున్నారు. కొన్ని విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన 'పూర్ణ్ అసహయోగ్ ఆందోళన్' ఢాకా నగరంతో పాటు కొద్ది రోజుల్లోనే దేశ వ్యాప్తంగా విస్తరించింది. ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవి నుంచి దిగిపోవాలనే విపరీతమైన డిమాండ్ చేయడంతో విద్యార్థి నాయకులు నిరసనలకు పిలుపునివ్వడంతో ఆ దేశంలో శాంతి భద్రతలు మరింతగా క్షీణించాయి.

### జూలై 1న మొదలు

సివిల్ సర్వీసెస్ కోటాలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ విద్యార్థులు బయటికి వచ్చారు. రోడ్లు, రైల్వే

మిగతా.. 3లో



# యూఎస్ టూర్‌లో సీఎం రేవంత్ బిజీ బిజీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 05:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే.ఆయన యూఎస్ టూర్ లో బిజీ బిజీగా గడుపుతున్నాడు. సోమవారం ఆయన అమెరికాలో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ బృందంతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కాగ్నిజెంట్ సీఈవోతో విజయవంతంగా సమావేశాన్ని నిర్వహించినట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కాగ్నిజెంట్ అంగీకారం చెప్పినట్లు వెలడించారు.మిలియన్ చదరపు అడుగుల వస్తీర్ణంలో హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కార్యాలయం నిర్మించనున్నట్లు స్పష్టంచేశారు. దీంతో సుమారు 15 వేల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని వెల్లడించారు. అయితే, తెలంగాణలోని టైర్-2 నగరాల్లో కంపెనీ ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. దీంతో వారు సానుకూలంగా పరిశీలించేందుకు అంగీకరించారని తెలిపారు. ఈ భేటీలో సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ శాంతి కుమారి ఇతర అధికారులు ఉన్నారు.

### కాగ్నిజెంట్ సీఈవోతో భేటీ

కాగా..రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు. "గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను" అన్నారు.

# కేసీఆర్‌కు కోర్టు నోటీసులు

## హరీశ్ రావు సహా మరో 8 మందికి కూడా.. ఎందుకంటే..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 05: మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారంలో కేసీఆర్‌కు కోర్టు నోటీసులు ఇచ్చింది. భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు ఈ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ తో పాటు మరో ఎనిమిది మందికి కోర్టు నోటీసులు ఇచ్చింది. కోర్టు నోటీసులు జారీ అయిన వారిలో మాజీ మంత్రి హరీష్ రావు అధికారులు స్మిత సబర్వాల్, రజత్ కుమార్ కూడా ఉన్నారు. సెప్టెంబర్ 5న విచారణకు రావాల్సిందిగా 8 మందికీ నోటీసులను జారీ చేసింది. నాగవెల్లి రాజలింగమూర్తి వేసిన రివిజన్ పిటిషన్ ను భూపాలపల్లి సెషన్స్ కోర్టు స్వీకరించింది. సెప్టెంబర్ 5వ తేదీన ఈ పిటిషన్‌ను కోర్టు విచారించనుంది. గత ఏడాది అక్టోబర్ 25న మేడిగడ్డ కుంగుబాటుపై పీఎస్ లో ఫిర్యాదు నమోదు చేశానని.. తర్వాత జిల్లా ఎస్పీకి, డీజీపీకి కూడా కంప్లైంట్ చేశానని

మిగతా.. 2లో



## కవితక్కకు బ్యాడ్ లక్..

## బెయిల్ విషయంలో మళ్లీ నిరాశే

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 05:** కల్వకుంట్ల కవిత తీహార్ జైలు నుంచి బయటకొచ్చేందుకు చేసిన మరో ప్రయత్నం కూడా విఫలమైంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా చూపిస్తూ సీబీఐ కవితను కస్టడీకి తీసుకుంది.సుమారు నాలుగు నెలలకుపైగా జైలులో ఉంటోంది. ఈకేసులో కవిత తరపు లాయర్లు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసినప్పటికి తుది విచారణను రేపటికి 7వ తేదికి వాయిదా వేసింది ట్రయిల్ కోర్టు. సీనియర్ అద్వకేట్ అందుబాటులో లేనందున కేసును మరో రోజు వాయిదా వేయాలని కవిత తరపు లాయర్ కోరడంతో జడ్జీ విచారణను రెండ్రోజులకు వాయిదా వేశారు.ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు చేయాలని వేసిన పిటిషన్ పై విచారణ మరోసారి వాయిదా పడింది.ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న కవిత తనకు డీఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని కోర్టును ఆశ్రయించింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 7న తుది వాదనలు వింటామని తెలిపింది.సీనియర్ అద్వకేట్ అందుబాటులో లేకపోవడంతో కేసును మరో రోజుకు వాయిదా వేయాలని కోరిన కవిత తరపు లాయర్ కోర్టును కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను జడ్జ్ కావేరి భవేజా వాయిదా వేశారు.



## అభివృద్ధి పనులు వేగవంతం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 05:** నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగవంతం చేశామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. సోమవారం కాచిగూడ డివిజన్ లో రూ.కోటి అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న వరద నీటి పైప్ లైన్ల పనులకు లోకల్ కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్ యాదవ్ తో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ పేర్రాజు,, ఏఈ విశ్వతేజ, డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ భీష్మ దేవ్ తో పాటు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ కు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ మంగి శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం అంబర్ పేట ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై. అమృత, నాయకులు ఏడెల్లి అజయ్ కుమార్, ఎం. శ్యామ్ రాజ్, మహేష్, వర్కల శ్రీకాంత్, శీర్ సాగర్, లక్ష్మణ్ కుమార్, రామ్ చందర్, సంధ్యారాణి, నాగభూషణం చారి, చుక్క జగన్, కృష్ణ కుమార్, బల్వీర్, రవికుమార్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 05



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ లో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై.. స్వచ్ఛత ..పచ్చదనం ర్యాలీలో పాల్గొని స్థానికులకు స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు జి.ప్రసన్నాంజనేయులు, సి.యాదవ రెడ్డి, కె.దిలీప్ గౌడ్ తో పాటు జీహెచ్ఎంసీ పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 05



## స్వచ్ఛదనం,పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే కాలేరు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 05:** స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. సోమవారం కాచిగూడ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో కలెక్టర్ డి.అనుదీప్, లోకల్ కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్ యాదవ్ తదితరులతో కలసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ పేరుకు పోయిన చెత్త వ్యర్థాలను శుభ్రం చేసి స్వచ్ఛత, పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్యారాణి, డీఎంసీ మారుతి దివాకర్, ఏఎంహెచ్ వో హేమలత, డిప్యూటీ ఈవో విజయలక్ష్మి, యూసీడీ అధికారి రజిత తదితరులు ఉన్నారు.




షాద్ నగర్‌లో పోలీసులు దళిత మ హిళను చిత్రహింసలు పెట్టిన ఘటన ను కుల వివక్ష పోరాట సమితి నగర కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమ వారం అంబర్ పేట శివం రోడ్ లో నిర్వహంచిన నిరసన కార్యక్రమానికి కేవీపీఎస్ నగర అధ్యక్షులు ఎం.దశరథ్ నగర కార్యదర్శి, బి సుబ్బారావు హాజరై..దళిత మహిళను చిత్రహింసలు పెట్టిన పోలీసులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఎం నేత ఎం.మహేందర్, జి రాములు, వి.వరలక్ష్మి, షబానా, అశోక్ తదితరులు ఉన్నారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 05

తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు: కేటీఆర్ 2లో

ఇయ్యాలి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
మంగళవారం 06 ఆగస్టు 2024


## దాన కర్ణుడు... భార్యకు లవర్‌తో ఎఫైర్...సంచలన నిర్ణయం తీసుకున్న భర్త..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5: త్యాగానికి మారుపేరుగా నిలిచాడు బీహార్‌కి చెందిన ఓ వ్యక్తి. బీహార్ రామ్‌నగర్ గ్రామానికి చెందిన 26 ఏళ్ల రాజేష్ కుమార్ తన భార్యని ఆమె ప్రేమించిన యువకుడికి ఇచ్చి వివాహం చేశాడు. ఇటీవల ఓ వ్యక్తి రాజేష్ కుమార్ ఇంట్లోకి దూరిన సమయంలో అతని తల్లిదండ్రులు పట్టుకున్నారు. దీంతో భార్య ఖుష్బూ(22)కి అతడితో ఉన్న సంబంధం వెలుగులోకి వచ్చింది. ఖుష్బూ ప్రియుడు చందన్(24)గా తెలిసింది. చందన్, ఖుష్బూని కలవడానికి రాత్రి సమయంలో దొంగచాటుగా రావడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది.దీంతో రాజేష్ కుమార్, చందన్-కుష్బూలకు పెళ్లి చేయాలని నిశ్చయించుకున్నారు. చందన్ కూడా ఖుష్బూతో పాటు ఆమె రెండేళ్ల కుమారుడిని తన కొడుకుగా అంగీకరించాడు. వీరిద్దరి పెళ్లికి ఏర్పాట్లను రాజేష్ కుమారే దగ్గరండి చేశాడు. గ్రామస్థుల సమక్షంలో పెళ్లి చేయించారు. దీనిపై ఖుష్బూ మీడియాతో మాట్లాడుతూ.. తాను సంతోషంగా ఉన్నానని, తన మాజీ భర్తకు కృతజ్ఞతలు చెప్పింది. ఈ పెళ్లికి రాజేష్ తల్లిదండ్రులు కూడా మద్దతు తెలిపారు. అయితే, తమ మనవడిని మాత్రం తమతో ఉండనివ్వాలని, అతనే తమ ఆనందానికి మూలం అని చెప్పారు. రాజేష్ తన భార్య అక్రమసంబంధం గురించి తెలిసి, పెళ్లి జరిపించడాన్ని గ్రామస్తులు కొనియాడారు.

## భారత్‌కు షేక్ హసీనా.. ఘజియాబాద్ ఎయిర్‌బేస్‌లో విమానం ల్యాండింగ్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు చేరుకున్నారు. బంగ్లాదేశ్‌లో నిరసనల నేపథ్యంలో ఆమె సోమవారం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సైనిక విమానంలో భారత్‌కు బయలుదేరారు. సాయంత్రం 5.36 గంటలకు ఘజియాబాద్‌లోని హిండన్ ఎయిర్ బేస్‌కు చేరుకున్నారు. అక్కడ ఎయిర్‌ఫోర్స్ అధికారులకు ఆమె స్వాగతం పలికారు. అయితే, ఆమె భారత్ నుంచి లండన్‌కు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. మరో వైపు బంగ్లాదేశ్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో బీఎస్ఎఫ్ సోమవారం భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో హై అలెర్ట్ ప్రకటించింది.సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. ఈ నిరసనలు తీవ్రరూపం దాల్చగా నిరసనకారులు ప్రధాని హసీనా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆమె సోమవారం పదవికి రాజీనామా చేశారు. సోదరితో కలిసి దేశాన్ని వీడారు. ఆ దేశంలో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సైన్యం సహాయం చేస్తుందని ఆర్మీ చీఫ్ ప్రకటించారు. షేక్ హసీనా భవనాన్ని వదిలి వెళ్లాక నిరసనకారులు ప్రధాని నివాసంలోకి చొచ్చుకు వెళ్లారు. మరో వైపు హింసాత్మక ఘటనలతో నిలిపివేసిన బంగ్లాదేశ్‌లో టెలికాం సేవలను పునరుద్ధరించారు. దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్‌నెట్ సేవలను సైతం అందుబాటులోకి వచ్చాయి. ఇదిలా ఉండగా.. కోల్‌కతా-ఢాకా-కోల్‌కతా మైత్రీ ఎక్స్‌ప్రెస్ సేవలు మంగళవారం రద్దు చేసినట్లు తూర్పు రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటికే మైత్రీ ఎక్స్‌ప్రెస్ రాకపోకలు ఈ నెల 6 వరకు నిలిపివేశారు. హింసాత్మక నిరసనల కారణంగా జూలై 21 నుంచి రెండు వారాలకు ఒకసారి నడిచే కోల్‌కతా-ఖుల్నా-కోల్‌కతా బంధన్ ఎక్స్‌ప్రెస్ కార్యాకలాపాలు రద్దయ్యాయి. మరోవైపు ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. షేక్ హసీనా ఢిల్లీకి వచ్చే అవకాశం ఉందన్న వార్తలతో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వెలుపల సైతం పోలీసులను మోహరించారు.

# తగలబడ్డ బంగ్లాదేశ్

**మొదటి పేజీ తరువాయి..**

లైన్లను మూసేయడం, కార్యకలాపాలను దిగ్బంధించడం మొదలుపెట్టారు. ఈ కోటా విధానం హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ అనుచరులకు అనుకూలంగా ఉందని వారు గొంతెత్తారు.

జూలై 18 నాటికి ప్రశాంతత కోసం హసీనా చేసిన వ్యాఖ్యలపై విద్యార్థులు కదం తొక్కారు. ఆమె పదవి నుంచి దిగిపోవాలని, కొత్త ప్రభుత్వం రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవనాలతో పాటు బంగ్లాదేశ్ టెలివిజన్ మెయిన్ ఆఫీసును కూడా తగులబెట్టారు.

జూలై 21న బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు ఉద్యోగ కోటాను తిరిగి ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ కోర్టు నిర్ణయాన్ని నిరసనకారులు హసీనా ప్రభుత్వంతో వారు చేసుకున్న పొత్తుగా భావించారు. అయినా కోర్టు తీర్పుతో నిరసనకారుల సంతృప్తి చెందలేదు.

**నిరసనకారులకే మాజీ ఆర్మీ చీఫ్ మద్దతు**

ఆదివారం (ఆగస్టు 4) జరిగిన ఘర్షణల్లో 14 మంది పోలీసు అధికారులు, మరో 68 మంది మరణించారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఇక్బాల్ కరీం భుయాన్ ప్రజలవైపే నిలబడ్డారు. దళాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ హత్యలను ఖండించారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ సాయుధ దళాలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని అని పేర్కొన్నారు. ఇక చివరి నిరసనగా ఢాకాకు లాంగ్ మార్చ్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని ఇంటిని కూడా ముట్టడించారు. దీంతో షేక్ హసీనా దేశాన్ని విడిచి వెళ్లిపోవాల్సి వచ్చింది.

## నిత్య పెండ్లి కూతురు..ఆరుగురిని చేసుకుని ఏడో వాడితో పెండ్లికి రెడీ....కానీ..?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5: మధ్యప్రదేశ్‌లోని హర్దాలో పెళ్లి పీటలు మీద ఉన్న పెళ్లికూతురును పోలీసులు అరెస్ట్ చేశారు. వధువుకు ఇది ఏడో పెళ్లి అని పోలీసులు తెలిపారు. ఇంతకు ముందు ఆరుగురిని పెళ్లాడిన తర్వాత రాత్రికి రాత్రే వారిని దోచుకుని పారిపోయింది. మంటపంపై కూర్చున్న వరుడికి ఈ విషయం తెలియడంతో అతను స్పృహ కోల్పోయాడు. అతను తన భార్యకు ఏడవ భర్తగా మారబోతున్నానని ఊహించలేకపోయాడు. ఇంతకు ముందు కూడా దొంగ పెళ్లికూతుళ్ల ముఠా గుట్టు రట్టు అయింది. హర్దా ఎస్పీ అభినవ్ చౌక్సే ఈ విషయాన్ని వెల్లడించారు.వధువు అనిత జూన్ 24న హర్దా యువకుడు అజయ్ పాండేని వివాహం చేసుకుంది. జూన్ 30వ తేదీన వధువు తన భర్తతో కలిసి హార్దాలోని పార్కుకు వచ్చి తనకు ఆకలిగా ఉందని భర్త అజయ్‌తో చెప్పింది. భర్త అజయ్ కొన్ని ఆహార పదార్థాలు కొనేందుకు వెళ్లాడు. ఈ సమయంలో వధువు అనిత అదృశ్యమైంది. అజయ్ ఆమె కోసం వెతికినా ఎక్కడా కనిపించలేదు. అతను ఫోన్ చేయగా అనిత ఫోన్ స్విచ్ఛాఫ్ అయింది. అనిత కుటుంబీకులకు ఫోన్ చేయగా అక్కడి నుంచి కూడా ఎవరూ స్పందించలేదు. బహుశా అనితను కిడ్నాప్ చేసి ఉంటాడని అజయ్ అనుకున్నాడు. వధువు కనిపించడం లేదని బాధిత యువకుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించినప్పుడు, అజయ్‌ను దొంగ పెళ్లికూతురు ముఠా మోసం చేసి ఉంటుందని వారు అనుమానించారు. అనిత కిడ్నాప్ జరగలేదు. పోలీసులు అజయ్‌ని ఎవరిని పెళ్లి చేసుకున్నారు? అని ప్రశ్నించారు. అప్పుడు అజయ్.. సార్, నేను పెళ్లి కోసం ప్రయత్నిస్తున్నాను. అప్పుడు రాంభరోస్ అనే వ్యక్తి మమ్మల్ని సంప్రదించాడు. తన దత్తత తీసుకున్న మేనకోడలు అనిత కోసం వరుడిని కూడా వెతుకుతున్నట్లు చెప్పారు. వారిది పేద కుటుంబం అన్ని చెప్పాడు. ఆమె మీరు రూ. 1 లక్ష సాయం చేస్తే బాగుంటుందని చెప్పాడు. నేను అతని అభ్యర్థనకు అంగీకరించాను. అనిత కుటుంబానికి లక్ష రూపాయలు అందజేశాను. అంతేకాకుండా రూ.90 వేల విలువైన నగలను తయారు చేసి అనితకు ఇచ్చాను. తర్వాత పెళ్లి చేసుకున్నాం. పెళ్లి అయిన తర్వాత అనిత జూన్ 30వ తేదీ నుంచి కనిపించకుండా పోయిందన్నారు. దొంగ వధువైన అనిత ముఠా దేవాస్‌లోని ఖటేగావ్‌కు చెందినవారు. వారు గుణ, దేవాస్, సెహోర్, హర్దా జిల్లాల్లో మొత్తం 6 మందిని మోసం చేశారు. ఇంతమంది పెళ్లి పేరుతో అడ్వాన్స్‌గా డబ్బులు తీసుకుని, తర్వాత పెళ్లికూతురు సాకుగా చూపి డబ్బు, నగలతో మాయమయ్యేవారు. దొంగ పెళ్లికూతురు, ఆమె గ్యాంగ్ వివాహం చేసుకోవడంలో సమస్యలు ఎదుర్కొంటున్న వ్యక్తుల కోసం వెతుకుతారు. లేదా అతను వయసులో చాలా పెద్దవాడయి ఉండేవాళ్లను టార్గెట్ చేసేవారు.

## భారత సైన్యం అప్రమత్తం.. సరిహద్దుల్లో హైఅలర్ట్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5: పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత సైన్యం అప్రమత్తం అయింది. భారత్- బంగ్లా సరిహద్దులో సైన్యం భారీగా మోహరించింది. దీంతో బీఎస్ఎఫ్ హైఅలర్ట్ ప్రకటించింది. గత నెల నుంచి బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటి వరకు 300 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది నిరసనకారులు గాయాలు పాలయ్యారు. భారత్- బంగ్లా సరిహద్దులో 4, 096 కిలోమీటర్ల మేర అదనపు బలగాలను వెంటనే మోహరించాలని బీఎస్ఎఫ్ ఆదేశించింది. కమాండర్లందరూ సరిహద్దులోనే ఉండాలని సూచించినట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో హింసాత్మక, రాజకీయ పరిణామాల దృష్ట్యా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉద్రికత్తలు పెరగడంతో సరిహద్దులో ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందికి సెలవులను కూడా రద్దు చేశారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు బలగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు వెళ్లాయి. తాజా పరిస్థితులను పర్యవేక్షించేందుకు బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ ఛౌదరి కోల్‌కతా చేరుకున్నట్లు సమాచారం. సోమవారం బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో లక్షలాది మంది నిరసనకారులు చేరుకుని ప్రధాని హసీనా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఆమె ఆందోళనకారుల డిమాండ్‌కు తలొగ్గాల్సి వచ్చింది. ప్రధాని పదవికి హసీనా రాజీనామా చేసి పరారైంది..

## వార్నీ ఇట్లగిట్ల ఉంటదా.. ప్యాసింజర్ తలలో పేను..విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్..! ఏం జరిగిందంటే..?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5: విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ గురించి చాలా సందర్భాల్లో వినే ఉంటారు. వివిధ కారణాల వల్ల విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు అమెరికా ఎయిర్‌లైన్స్ విమానం అత్యవసరంగా ల్యాండ్ అయిన ఘటన వెలుగులోకి వచ్చింది. లాస్ ఏంజెల్స్ నుంచి న్యూయార్క్ ప్రయాణిస్తున్న అమెరికా ఎయిర్‌లైన్స్ విమానంలో ఓ వింత ఘటన చోటుచేసుకుంది. దాంతో విమానాన్ని అత్యవసరంగా దింపేశారు సిబ్బంది. ఈ సంఘటనకు సంబంధించి విమానంలో ప్రయాణిస్తున్న ఏతాన్ జుడెల్సన్ తన అనుభవాన్ని టిక్‌టాక్‌లో పంచుకున్నారు. ఈ సంఘటన జూన్‌లో జరిగినట్లు తెలిసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..అమెరికా ఎయిర్ లైన్స్ 2201 విమానం లాస్ ఏంజెల్స్ నుంచి న్యూయార్క్‌కు ప్రయాణిస్తోంది. విమానంలో అందరూ సైలెంట్‌గా ఉన్నారు. ఇంతలో ఉన్నట్టుండి హడావిడి మొదలైంది%ఔ% విషయం ఏంటంటే.. ఓ మహిళ తల మధ్యలో పేను కనిపించిందట. మహిళలకు పేలు అనేది కామన్. అది చూసిన ఓ ప్రయాణికులు కంగారుపడిపోయింది. అదేదో బగ్ అనుకొని, వెంటనే విమాన సిబ్బందికి కంప్లైట్ చేసింది. సిబ్బంది సైతం ఏం జరిగిందనే విషయం ఆరా తీయలేదు. కనీసం నిర్ధారించుకోలేదు. విమానాన్ని ఫినిక్స్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అందుకు కారణం వైద్యం కోసం.. మెడికల్ ఎమర్జెన్సీ అని ప్రకటించారు. విమానం ల్యాండ్ కాగానే.. ప్యాసింజర్స్ అంతా కిందకు దిగేశారు. వారికి హోటల్ వొచర్ కూడా అందజేశారు. అలా విమానం చాలా సేపు అక్కడే ఉండాల్సి వచ్చింది. చివరకు అసలు విషయం తెలిసి అందరూ ఆశ్చర్యపోయారు. మహిళా ప్రయాణికురాలి తల గమనిస్తే సరిపోయేది అంటూ విమర్శించుకున్నారు. ఈ ఘటన జూన్ నెలలో జరగగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

### కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..

## పిటిషన్‌ను తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 5: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కి ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. సీబీఐ అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. సీబీఐ అరెస్ట్ చేయడాన్ని ఢిల్లీ సీఎం సవాల్ చేశారు. కింది కోర్టును ఆశ్రయించేందుకు అనుమతి ఇవ్వడంతో కోర్టు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.కాగా, ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని ఆగస్టు 8వ తేదీ వరకు రోస్ అవెన్యూ కోర్టు జూలై 25న పొడిగించడం గమనార్హం. ఆయన ప్రస్తుతం సీబీఐ, ఈడీ కేసుల్లో ఢిల్లీలోని తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి మధ్యంతర బెయిల్ లభించింది. అయితే, ఈ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను సీబీఐ బృందం జూన్ 26వ తేదీన అరెస్టు చేయగా.. అంతకు ముందే, ఈ కేసులోనే మార్చి 21వ తేదీన అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసింది. కాగా, ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

## అపూర్వ ఘట్టానికి ఐదేళ్లు.. ఆర్టికల్ 370 రద్దుపై ప్రధాని మోదీ కీలక ట్వీట్



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 5: 2019 ఆగస్టు 5వ తేదీ భారత తేదీ చరిత్రలో సరికొత్త అధ్యాయనం. అప్పటి వరకు అసాధ్యం అనుకున్న దానిని భారత ప్రభుత్వం నిజం చేసిన రోజు. జమ్ము కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి పొందుపరిచిన ఆర్టికల్ 370ని రద్దు చేసిన రోజు. దేశం మొత్తం ఒక చట్టం ఉన్నట్లే జమ్మూకశ్మీర్‌లోనూ అదే చట్టం అమల్లో ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయం. ఆర్టికల్ 370 రద్దు చేసి నేటితో (సోమవారం) ఐదేళ్లు గడిచిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు.ఈ విషయమై మోదీ ట్వీట్ చేస్తూ.. దేశ చరిత్రలో కీలక ఘట్టమైన ఆర్టికల్ 370, 35 (ఏ)లను రద్దు చేస్తూ పార్లమెంట్ నిర్ణయించి ఐదేళ్లు గడుస్తోంది. ఈ నిర్ణయం జమ్మూ కశ్మీర్‌తో పాటు, లడఖ్‌లో పురోగతికి, శ్రేయస్సుకు సంబంధించి కొత్త శకానికి నాంది పలికింది. రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులతో పాటు ప్రతీ ఒక్కరి దృక్పథానికి అనుగుణంగా భారత రాజ్యాంగం ఈ ప్రదేశాల్లో అమలైందని దీని అర్థం అంటూ మోదీ ట్వీట్ చేశారు.


## కాంగ్రెస్ హయాంలో రైతుల ఉసురుతీశారు

### శివరాజ్ సింగ్ చౌహాన్




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 5: కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతుల ప్రాణాలను బలిగొన్నారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాజ్యసభలో పేర్కొన్నారు. సోమవారం ఆయన పెద్దల సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా పెద్దసంఖ్యలో రైతులను పొట్టనపెట్టుకున్నదని దుయ్యబట్టారు. 1986లో బిహార్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జరిపిన కాల్పుల్లో 23 మంది రైతులు మరణించారని గుర్తుచేశారు. 1988లో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలో ఇద్దరు రైతులను చంపేశారని ఆరోపించారు. 1988లో మీరట్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో ఐదుగురు రైతులు మరణించారని శివరాజ్ చౌహాన్ పేర్కొన్నారు. తాము కిసాన్ సమ్మాన్ నిధి గురించి మాట్లాడుతుంటే కాంగ్రెస్ రైతులకు నేరుగా సాయం అందించడంపై మాట్లాడుతోందని అన్నారు.

## డ్రోన్ రాడార్‌తో మృత్యుంజయుల కోసం వెతుకులాట.!



ఇయ్యాల్టి న్యూస్, కేరళ, ఆగస్టు 5: వయనాడ్‌లోకొండచరియలు విరిగిపడిన ఘటనలో కూలిపోయిన భవనాలు, శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిలో ఎవరైనా ప్రాణాలతో ఉండి ఉండొచ్చని భావిస్తున్నారు. వారిని రక్షించేందుకు సహాయక చర్యలను తీవ్రం చేశారు. మృత్యుంజయులను గుర్తించేందుకు డ్రోన్ ఆధారిత రాడార్‌ను ఉపయోగిస్తున్నారు. చిక్కుకున్నవారిలో ప్రాణాలతో బయటపడినవారి కోసం సహాయక చర్యలను ఉధృతం చేశారు. స్థానిక పోలీసులు, ఈతలో నిష్ణాతులైన స్థానికులు ఈ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. మరోపక్క 25 అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక బృందాలు కలిసికట్టుగా గాలింపు చర్యల్లో పాల్గొన్నాయి. ఒక్కో బృందంలో ముగ్గురు స్థానికులు, ఒక అటవీశాఖ ఉద్యోగి భాగం అయ్యారు. వయనాడ్‌లో విపత్తు సంభవించిన ప్రాంతాన్ని ఆరు జోన్లుగా విభజించి, 40 బృందాలు గాలింపుచర్యలు చేపడుతున్నాయి. ఈ విషాదం ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. మృతుల సంఖ్య 300 దాటినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. దాదాపు 300 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని కేరళ ప్రభుత్వం వెల్లడించింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
మంగళవారం 06 ఆగస్టు 2024

చూసి ముర్వాలే

## డబల్ ఇస్మార్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్..
## కావ్య థాపర్ ఖతర్నాక్ లుక్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: హీరోయిన్ కావ్య థాపర్ తాజాగా డబల్ ఇస్మార్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ఇలా ఖతర్నాక్ లుక్స్ తో అందాలు ఆరబోస్తూ అలరించింది.



## గ్లామర్ ట్రీట్‌తో జగతి మేడం... లేటెస్ట్ పిక్స్ చూస్తే మతి పోవాల్సిందే..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: 'గుప్పెడంత మనసు' సీరియల్ లో 'జగతి మేడం'గా గుర్తింపు తెచ్చుకున్నది నటి జ్యోతిరాయ్. సోషల్ మీడియాలో ఈమె చేసే గ్లామర్ షో మామూలుగా ఉండదు. 40 ఏండ్లు దాటినా కుర్ర హీరోయిన్లకు మించి అందాల విందు చేస్తుంది.



## 'దేవర' నుంచి రొమాంటిక్ మెలోడి వచ్చేసింది..
## ఎన్టీఆర్, జాన్వీ కెమిస్ట్రీ అదుర్స్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. రెండు భాగాలుగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. తొలి భాగానికి సంబంధించిన షూటింగ్ పూర్తైంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇక మొదటి పార్టు సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషనల్ కార్యక్రమాలను మొదలుపెట్టింది.ఇప్పటికే ఈ మూవీ నుంచి ఓ మాస్ గ్లింప్స్‌తో పాటు ఓ పాటను విడుదల చేయగా తాజాగా రెండో పాటను విడుదల చేశారు. 'చుట్టమల్లే చుట్టేస్తాంది తుంటరి చూపు.. ఊరికే ఉండదు కాసేపు.. అస్తమానం నీ లోకమే నా మైమరపు.. చేతనైతే నువ్వే నన్ను ఆపు' అంటూ ఈ పాట సాగుతోంది.

ఈ పాటకి రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ రాయగా అనిరుద్ సంగీతం అందించాడు. ఈ రొమాంటిక్ మెలోడీ చాలా బాగుంది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## సంయుక్త గ్లామర్ ట్వీట్...
## స్టైలిష్ గా పిక్స్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: సంయుక్త తాజాగా గ్రీన్ కలర్ శారీలో ఫోటోషూట్ చేసింది. ఈ ఫోటోల్లో సంయక్తు చాలా అందంగా, స్టైలిష్?గా కనిపించింది.

## చీరలో మీనాక్షి చౌదరి, ముసి ముసి నవ్వులకు పోరగాళ్లు పడిపోవాల్సిందే!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: హీరోయిన్ మీనాక్షి చౌదరి పలు సినిమాల్లో నటించినా అనుకున్న స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ప్రస్తుతం తమిళ స్టార్ హీరో విజయ్ దళపతితో కలిసి 'ది గోట్' అనే సినిమాలో నటిస్తోంది.

## సీఎం చంద్రబాబు ఓకే.. ఆ రోజు బాలయ్య కోసం పవన్ వస్తారా?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: సీనియర్ స్టార్ హీరో బాలకృష్ణ 14 ఏళ్ళ వయసులోనే ఎన్టీఆర్ తాతమ్మ కల సినిమాతో నటుడిగా సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి అప్పట్నుంచి 50 ఏళ్లుగా సినిమాలు చేస్తూ, ఎన్నో రకాల పాత్రలతో ప్రేక్షకులని మెప్పిస్తున్నారు. తాతమ్మ కల 29 ఆగస్టు 1974లో రిలీజయింది. నందమూరి బాలకృష్ణ నట ప్రస్థానం మొదలుపెట్టి 50 ఏళ్ళు అవుతుండటంతో ఓ పక్క అభిమానులు, మరో పక్క సినీ పరిశ్రమ బాలయ్య స్వర్ణోత్సవ సంబరాలు సెలబ్రేట్ చేయబోతున్నారు.ఈ క్రమంలో తెలుగు సినీ పరిశ్రమ తరపున పలు యూనియన్స్ కలిసి హైదరాబాద్ లో ఘనంగా బాలయ్య 50 ఏళ్ళ నట ప్రస్థానం వేడుకలని 1 సెప్టెంబరు 2024న చేయబోతున్నారు. దీంతో ఈ వేడుకపై టాలీవుడ్ తో పాటు బాలకృష్ణ అభిమానులకు ఆసక్తి నెలకొంది. ఇప్పటికే పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. బాలకృష్ణ 50 ఏళ్ళ నట ప్రస్థానం వేడుకలు కావడంతో చాలామంది సినీ, రాజకీయ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు కూడా వస్తారని సమాచారం. దీంతో ఇప్పుడు మరో ఆసక్తికర చర్చ నడుస్తుంది. బాలకృష్ణ 50 ఏళ్ళ నట ప్రస్థాన వేడుకలకు పవన్ కళ్యాణ్ వస్తారా అని సందేహం వ్యక్తం అవుతుంది. సినీ పరిశ్రమ నుంచి చిరంజీవి, నాగార్జున, వెంకటేష్.. ఇలా బాలయ్యతో సమానంగా ఉన్న స్టార్ హీరోలు టాలీవుడ్ నుంచి వస్తారో రారో అనుకున్నా ఏపీ ప్రభుత్వం నుంచి డిప్యూటీ సీఎం హోదాలో అధికారికంగా పవన్ కళ్యాణ్ వస్తారా అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇక ప్రస్తుతం బాలయ్య ఎన్ బీ కే 109 సినిమా షూటింగ్ తో బిజీగానే ఉంటూ మరో పక్క హిందూపురం ఎమ్మెల్యేగా మూడో సారి గెలిచి ప్రజాసేవలో ముందుకెళ్తున్నారు. బాలయ్య ఫ్యాన్స్ అంతా సెప్టెంబర్ 1 జరిగే బాలయ్య స్వర్ణోత్సవ సంబరాల ఈవెంట్ కోసం ఎదురుచూస్తున్నారు.



## 'పుష్ప-2' నుంచి సాలీడ్ అప్‌డేట్.. క్లైమాక్స్ గూస్‌బంప్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న చిత్రం 'పుష్ప-2'. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. పుష్ప సినిమాకి సీక్వెల్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం పై అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఇక ఈ మూవీ డిసెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా.. తాజాగా చిత్ర బృందం ఓ అప్‌డేట్‌ను అభిమానులతో పంచుకుంది.ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. భారీ వ్యయంతో నిర్మించిన ఓ సెట్‌లో పతాక సన్నివేశాలకు సంబంధించిన షూటింగ్ జరుగుతున్నట్లు తెలిపింది. హీరో బన్నీతో పాటు కీలక నటులు అంతా ఇందులో పాల్గొంటున్నారు.క్లైమాక్స్ సన్నివేశాలు అద్భుతంగా వస్తున్నాయని, థియేటర్లలో వీటిని చూస్తే అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించేలా ఉంటాయని చెబుతోంది. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు అల్లు అర్జున్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నాయి.ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ లు నిర్మిస్తున్నారు. రష్మిక మంధాన హీరోయిన్‌గా నటిస్తుండగా.. అనసూయ, సునీల్ లు కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన టీజర్, రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది.




PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.